క్లుప్తంగా

అసత్య ప్రచారాలకు అడ్మిన్‌దే బాధ్యత



పలిమెల: వాట్సాప్ గ్రూపుల్లో అసత్య ప్రచారాలకు అడ్మిన్‌నే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎస్సై అరుణ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూప్‌ల్లో పంపిస్తున్న సందేశాలు ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా, గ్రామాల్లో ఉన్న ప్రశాంత వాతావరణం చెడగొట్టి, లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ తీసుకొచ్చే విధంగా అసత్య విషయాలు ప్రచారం చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో ఉన్న ప్రశాంత వాతావరణం చెడగొట్టవద్దని గొడవలు సృష్టించే విధంగా ఉంటే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

బంద్ విజయవంతం



చిట్యాల: మండలంలోని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలను ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం ప్రాంత కార్య సమితి సభ్యుడు వేల్పుల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో బంద్‌ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది ఏళ్లుగా విద్యారంగంపై నిర్లక్ష్యం చూపిస్తుందన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంలో విఫలం చెందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్, శివ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

30న పోడు పట్టాల పంపిణీ

మహదేవపూర్: మండలంలోని 12 గ్రామాల్లోని 290 మంది రైతులకు ఈ నెల 30న పోడు భుముల పట్టాలు పంపిణీ చేయనున్నట్లు ఎంపీపీ రాణిభాయి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా అటవీని పోడు చేసుకుని వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు అందిస్తుందని తెలిపారు. రైతులకు మంత్రి సత్యవతి రాథోడ్, కలెక్టర్ భవేష్‌మిశ్రా ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

బియ్యం అందజేత



కాటారం: మండలంలోని దేవరాంపల్లిలో సోదారి సమ్మయ్య తల్లి ఇటీవల మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకుడు మంత్రి విజయరాజు సోమవారం పరామర్శించారు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు 25 కిలోల బియ్యాన్ని అందజేసినట్లు తెలిపారు. తూటి నారాయణ, నంది శశికుమార్, సోదారి క్రాంతి, పాగె రవి, మధు ఉన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

వెంకటాపురం(కె) ఖరీఫ్ సీజన్‌లో భాగంగా రైతులకు విత్తనాలు, ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏటూరు నాగారం ఏడీఏ శ్రీధర్ హెచ్చరించారు. మండలంలోని విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల దుకాణాలను సోమవారం ఆయన తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌లను, రికార్డులను, పరిశీలించారు. విత్తనాలు, ఎరువులు ఎమ్మార్పీకే విక్రయించాలని సూచించారు. రైతులు కొనుగోలు చేసిన వస్తువులకు తప్పనిసరిగా బిల్లులను ఇవ్వాలన్నారు. నకిలీ విత్తనాలను విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. లైసెన్స్ కలిగి ఉన్న డీలర్ల వద్దే విత్తనాలను, ఎరువులను కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. ఆయన వెంట ఏఓ గుంటక నర్సింహారావు తదితరులు ఉన్నారు.

'సికిల్‌సెల్'పై అవగాహన



వెంకటాపురం(కె): సికిల్‌సెల్ ఎనిమీయా వ్యాధిపై వైద్య సిబ్బంది అవగాన కలిగి ఉండాలని మాత పోషణ జిల్లా అధికారి డాక్టర్ పవన్ సూచించారు.ఈ మేరకు మండలంలోని ఎదిర పీహెచ్‌సీలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యాధిని గుర్తించడం, పరీక్ష చేయడం, నివారణ చర్యలపై పలు సూచనలు చేశారు. మాతశిశు సంరక్షణపై తీసుకోవాలన చర్యలపై సమీక్షించారు. అనంతరం ఆశావర్కర్లకు చీరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి భవ్యశ్రీ, వైద్య సిబ్బంది భాస్కర్, యాకలక్ష్మి, దుర్గారావు, రామలక్ష్మి తదితరులు ఉన్నారు.

కాచి చల్లార్చిన నీటిని తాగాలి



మందులు పంపిణీ చేస్తున్న వైద్యాధికారి రమేష్



నీటి గుంతలో ద్రావణం చల్లుతున్న వైద్యసిబ్బంది

మహాముత్తారం: ప్రజలు జ్వరలబారిన పడకుండా ఉండేందుకు కాచి చల్లార్చిన నీటిని తాగాలని వైద్యాధికారి సందీప్ అన్నారు. మండలంలోని ప్రేమ్‌నగర్ గ్రామంలో రెండవ రోజు సోమవారం వైద్యాధికారి ఆధ్వర్యంలో సిబ్బందితో పాటు ఎపిడమిమిక్ సబ్ యునిట్ ఆఫీసర్ రమేష్ టీం గ్రామంలో ఇంటింటా తిరుగుతూ నీటి నిల్వలను పరిశీలించారు. దోమలు వృద్ధి చెందకుండా ఉండేందుకు నివారణ చర్యలో భాగంగా నీటి గుంతల్లో లవణ ద్రవణం పిచికారీ చేశారు. అనంతరం గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 50 మందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. హెల్త్‌అసిస్టెంట్ రమేష్, ఎపిడమిక్ టీం సభ్యులు పరమేష్, సతీష్, గోపి, కృష్ణ, లాబ్ట్యాటెక్నిషన్ సాగర్ ఉన్నారు.

భవన నిర్మాణాలు పూర్తిచేయాలి



మాట్లాడుతున్న శామ్యూల్

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలో నూతనంగా మంజూరైన నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి పనులు త్వరగా పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి శామ్యూల్ అన్నారు. రేగొండ మండలంలోని దుంపిల్లపల్లి, కొత్తపల్లి, నాగుర్లపల్లి, పతెద్దంపల్లి, ఆర్‌జీ తండా, చెన్నాపూర్, గోరికొత్తపల్లి, లింగాల, పోచంపల్లి, దామరంచపల్లి, జగ్గయ్యపేట, చెంచుపల్లి గ్రామాలకు నూతన పంచాయతీ భవనాలు మంజూరు కాగా ఆయా గ్రామాల సర్పంచ్‌లతో సోమవారం మండల కేంద్రంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవన నిర్మాణ పనుల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సురేందర్, ఏఈ సతీష్, ఎంపీఓ రాంప్రసాద్ రావు ఉన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పట్టణ అధ్యక్షుడు సామల మధూసూదన్‌రెడ్డి అన్నారు. దేశంలో ప్రధాని నరేంద్రమోదీ పాలన తొమ్మిది సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం సోమవారం నాటికి మూడవ రోజుకు చేరుకుంది. పట్టణంలోని 20వ వార్డులోని శాంతినగర్‌లో వార్డు ఇన్‌చార్జ్ బట్టు రవి ఆధ్వర్యంలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి సేవా, సుపరిపాలన, పేదల సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ.. మహాజన్ సంపర్క్ అభియన్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 30 వరకు ప్రతిరోజు బూత్ పరిధిలో 100 కుటుంబాలను కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ కరీవేద మనోహర్‌రెడ్డి, నాయకులు దొంగల రాజేందర్, తుమ్మేటి రామ్‌రెడ్డి, తోట ఒదెలు, భద్రయ్య, హరీష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నియామకం



నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం యూత్ జిల్లా అధ్యక్షుడిగా మాంత నాగరాజును నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గొట్టం భూమన్న తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సంఘ మిత్ర డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాగరాజును నియామక పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తోట రాకేష్, సాగర్, సారయ్య తదితర సభ్యులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక



ఎన్నికైన కమిటీ సభ్యులు

మహదేవపూర్: మండలంలోని బొమ్మాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ గ్రామ మహిళ కమిటీని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు సోమవారం ఎన్నుకున్నట్లు మండల మహిళ అధ్యక్షురాలు బండెల సత్తమ్మ తెలిపారు. అధ్యక్షురాలిగా తోడే లక్ష్మీ, ఉపాధ్యక్షురాలిగా స్వరూప, ప్రధాన కార్యదర్శిగా వేన్నపురెడ్డి గౌరక్క, కార్యదర్శిలుగా ఎంపల్లి పోషక్క, పద్మ, పద్మ, కార్యవర్గ సభ్యులుగా ఓడెటి రజిత, పద్మ వెంకటమ్మ తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అరుణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం



మాట్లాడుతున్న గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారమని ప్రతీ ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని టీపీసీసీ సభ్యుడు, నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు పేర్కొన్నారు. సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో అర్బన్ ప్రెసిడెంట్ ఇస్లావత్ దేవన్ అధ్యక్షతన పట్టణానికి చెందిన ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణరావు మాట్లాడుతూ.. తెలంగాణలో తొమ్మిది సంవత్సరాల పాలనలో సీఎం కేసీఆర్ కుటుంబం బాగుపడ్డది తప్పా ఎవరు బాగుపడలేదన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే కార్యకర్తలను కాపాడుకుంటామన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రెసిడెంట్ బట్టు కరుణాకర్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వెంపటి భువన సుందర్, నాయకులు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్, ఐఎన్‌టీయూసీ నాయకులు జోగ బుచ్చయ్య తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

మొగుళ్లపల్లి: మండలంలోని ములకలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు (గంగిశెట్టి జనమ్మ శంకర్ దాస్)ల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన జీజేఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, పలకలు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అదే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి అడ్వకేట్ గంగిశెట్టి వెంకటరత్నం మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం విద్యార్థులకు తమ ఫౌండేషన్ ద్వారా నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు పలకలు పంపిణీ చేస్తున్నామన్నారు. తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా పేద విద్యార్థులకు సాయం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే హాస్టల్‌లో సీట్లు పొందిన నాలుగురు విద్యార్థులకు రూ.రెండు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. జీజేఎస్ ఫౌండేషన్ సభ్యులు గంగిశెట్టి రామకృష్ణ, నిర్మల, శ్రీనివాసు, జయ, వెంకటరత్నం, ఆకుల స్వరూపరాణి, రామ్మూర్తి, రంజిత్ కుమార్, సంధ్యారాణి, సూదం సాంబమూర్తి, జలజ ఎంఈఓ ప్రభాకర్, మొట్లపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహస్వామి, ఉపాధ్యాయులు పసునూటి రాము, మంజరి స్వర్ణలత, సుమలత ఉన్నారు.

ఉపకరణాల అద్దెకేంద్రం ప్రారంభం



అద్దె కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సదయ్య

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని వెలుగు మండల సమాఖ్య కార్యాలయంలో వ్యవసాయ ఉపకరణాల అద్దె కేంద్రం సీహెచ్‌సీ సెంటర్‌ను జెడ్పీటీసీ జోరుక సదయ్య, వైస్ ఎంపీపీ పోలినేని రాజేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. ఆధునిక వ్యవసాయ ఉపకరణాలు కొనుగోలు చేయలేని సన్న చిన్న కారు రైతులు వారి వ్యవసాయ క్షేత్రాలల్లో పనుల కోసం మండల సమాఖ్య ద్వారా అందిస్తున్న ఈ వ్యవసాయ ఉపకరణాల అద్దె కేంద్రంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మారావు, ఎంపీటీసీ ఎర్రబెల్లి వనిత పున్నాం చందర్‌రావు, వేములపల్లి సర్పంచ్ మాధవిశ్యాంసుందర్‌రెడ్డి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు మంజుల, మండల సమాఖ్య కార్యదర్శి శోభ, కోశాధికారి శిరీష, ఫార్మ్ డిస్టిక్ ప్రాజెక్ట్ మేనేజర్ రవి, ఏపీఎం రవివర్మ , కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ ప్రవీణ్, శ్రీనివాస్, బాబురావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలిగా అరుణాదేవి



నియామక పత్రం అందజేస్తున్న శ్రీదేవి

టేకుమట్ల: కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలిగా మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మోతె అరుణాదేవిని సోమవారం నియమించినట్లు జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. తనకు అవకాశం కల్పించిన జిల్లా, మండల నాయకులకు అరుణాదేవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి వైనాల రవీందర్, నాయకులు మోతె రాజమౌళి, దాసారపు సదానందం, తోడేటి కుమార్, రాజయ్య, పంజాల రవి, తదితరులు పాల్గొన్నారు.

జాయింట్ చెక్‌పవర్ సభ్యుడి ఎన్నిక



సన్మానిస్తున్న వార్డు సభ్యులు

కాటారం: కాటారం గ్రామ పంచాయతీ చెక్‌పవర్ కోసం రెండో సభ్యుడి ఎన్నిక సోమవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఎంపీఓ ఉపేంద్రయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ తోట రాధమ్మ అనారోగ్య కారణాల దృష్ట్యా ఇటీవల సెలవు పెట్టగా ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్‌కు ఇన్‌చార్జ్ సర్పంచ్ బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో జాయింట్ చెక్ పవర్ కోసం గ్రామ సభ నిర్వహించి వార్డు సభ్యుడు బుర్ర లక్ష్మన్‌గౌడ్‌ను వార్డు సభ్యులు ఏకగ్రీవ ఆమోదం తెలిపారు. లక్ష్మణ్‌గౌడ్ ఎంపికపై పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపి సన్మానించారు.

సమస్యలు పరిష్కరించాలి

ములుగు రూరల్: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి తోకల రవి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను తక్షణమే అందించాలన్నారు. విద్యార్థులకు రెండు జతల యూనిఫాం అందించాలని, ఖాళీగా ఉన్న 15 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని అన్నారు. ప్రతీ పాఠశాలలో త్రాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గుగులోత్ రమేష్, రాకేష్, లక్ష్మన్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



ములుగు రూరల్: మాట్లాడుతున్న జడ్జి మాధవి

ములుగు రూరల్: యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాధవి అన్నారు. మండల పరిధిలోని బండారుపల్లి గురుకుల పాఠశాల, కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జడ్జి మాట్లాడారు. యువత మత్తుకు ఒకసారి బానిసైతే భవిష్యత్‌లో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఇప్పటికే చాలా మంది తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అమృత రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల చారి, ప్రధాన కార్యదర్శి మేకల మహేందర్, బాలుగు చంద్రయ్య, రాజేందర్, రవీందర్, విజయ్‌కుమార్, ప్రణయ్ ప్రసాద్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: విద్యార్థులు, యువతీ యువకులు మత్తు మాయలో పడొద్దని సీఆర్‌పీఎఫ్ సీఐ గైదని అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం ఏటూరునాగారం 59 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ పోలీసులు స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి వై జంక్షన్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థలకు బానిసలై భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. తల్లిదండ్రులు చెప్పే మాటలు విని, చదువు చెప్పే గురువుల సూచనలు పాటిస్తూ ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ ఎస్సై అశోక్, స్థానిక ఎస్సై శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

వెంకటాపురం(కె) : మాదకద్రవ్యాలు ప్రాణాంతకమని ఎస్సై తిరుపతిరావు, సీఆర్‌పీఎఫ్ సీఐ విజయ్‌కుమార్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేఖ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సివిల్, సీఆర్‌పిఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి జగదాంబ సెంటర్ వరకు ర్యాలీ కొనసాగించారు.

హామీలను తుంగలో తొక్కిన బీఆర్ఎస్



మాట్లాడుతున్న పైడాకుల అశోక్

ములుగు: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ పార్టీ తుంగలో తొక్కిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ విమర్శించారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వరాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేవని, నిరుద్యోగ భృతి అటుకెక్కిందన్నారు. డబుల్‌బెడ్ రూం ఇళ్ల ఫైలు ప్రగతి భవన్ దాటడం లేదని ఆరోపించారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అస్తవ్యస్థంగా మార్చిన ఘనత కల్వకుంట్ల కుటుంబానికి దక్కిందని అన్నారు.రాష్ట్ర ప్రజల ఆశయాలకు అనుగుణంగా అమరవీరుల త్యాగాలను గుర్తించి స్వరాష్ట్రాన్ని ప్రకటించిన సోనియా గాంధీ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమయిందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ తరుపున నిలబడాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ కుటుంబాన్ని తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రవియాదవ్, పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, రవి, శంకరయ్య, షకిల, రవికుమార్, రేవంత్‌యాదవ్, షర్ఫోద్దీన్ , విజయాకర్, అశోక్, ఓంప్రకాశ్, రాజు, రఘు ఉన్నారు.

అపరిచితులకు ఆశ్రయం ఇవ్వొద్దు



మాట్లాడుతున్న ఎస్సై వెంకటేశ్వరరావు

ఎస్ఎస్ తాడ్వాయి: మండలంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే ఆశ్రయం ఇవ్వొద్దని ఎస్సై వెంకటేశ్వరరావు సూచించారు. మండలంలోని కాలవ్వపల్లి గొత్తికోయగూడెంలో సోమవారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. గూడెంలో నివసిస్తున్న కుటుంబ సభ్యుల వివరాలు, కొత్త వ్యక్తుల సంచారంపై ఆరా తీసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గూడెంలోకి కొత్త వ్యక్తులు అనుమానింతంగా కనిపిస్తే వెంటనే పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలన్నారు. అసాంఘీక శక్తులకు, మావోయిస్టులకు సహకరించొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనతోనే రైతులకు న్యాయం



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎస్ఎస్ తాడ్వాయి: సీఎం కేసీఆర్ పాలనతోనే రైతులకు న్యాయం జరుగుతుందని ఏటూరునాగారం ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య అన్నారు. ఖరీఫ్ సీజన్ పంటసాగుకు రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్న సందర్భంగా మండల కేంద్రంలో సోమవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు ప్రవేశపెట్టి ఏకైక సీఎం కేసీఆర్ అన్నారు. రైతాంగానికి ఏడాదికి రెండుసార్లు పెట్టుబడి సాయం అందిస్తున్న కేసీఆర్‌ని రైతులు గుండెల్లో పెట్టుకుంన్నారన్నారు. వ్యవసాయ రంగానికి 24 గంటలు ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే అన్నారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన రైతు కుటుంబాలకు రూ.5 లక్షల బీమా సదుపాయం కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తడుగుల మల్లయ్య, మాజీ మండల అధ్యక్షురాలు రాజశ్రీ ఉన్నారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం

మొగుళ్లపల్లి: వానాకాలంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని జెడ్పీటీసీ జోరుక సదయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ పోల్నేని రాజేశ్వర్‌రావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు తమ నివేదికలను చదివి వినించారు. అనంతరం జెడ్పీటీసీ జోరుక సదయ్య మాట్లాడుతూ.. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం వానకాలం కాబట్టి సీజనల్ వ్యాధులు ప్రజలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణవేణి, తహసీల్దార్ సమ్మయ్య, ఎంపీఓ వినోద్‌కుమార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో పాటు గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.